# భారీగా తగ్గిన కరెంట్ అకౌంట్ లోటు

- 2వ త్రైమాసికంలో జీడీపీ
- విలువలో 1 శాతానికి పరిమితం
- వస్తు వాణిజ్యలోటు తగ్గడం కారణం
- సేవా ఎగుమతులు పెరగడంసానుకూలాంశం



ముంబై: నిర్దిష్ట కాలంలో దేశంలోకి వచ్చి-పోయే విదేశీ మారక ద్రవ్యం నికర వ్యత్యాలను ప్రతిబింబించే భారత్ కరెంట్ అకౌంట్..తాజా అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితికి అద్దం పడుతోంది. భారత్ కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ- క్యాడ్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం జూలై-సెప్టెంబర్ కాలంలో భారీగా ఒక శాతానికి (స్థూల దేశీయోత్పత్తి-జీడీపీ విలువలతో పోల్చి) పరిమితమైంది.

విలువల్లో ఇది 8.3 బిలియన్ డాలర్లు. సమీక్షా కాలంలో ఎగుమతులు-దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం వాణిజ్యలోటు తగ్గడం, సేవల రంగం ఎగుమతుల్లో పెరుగుదల దీనికి కారణం. 2022 ఇదే కాలంలో కరెంట్ అకౌంట్ లోటు 3.8 శాతంగా (విలువలో 30.9 బిలియన్ డాలర్లు) నమోదయ్యింది. ఆర్‌బీఐ తాజా ఈ తాజా గణాంకాలను విడుదల చేసింది. తాజా ముఖ్య గణాంకాలను పరిశీలిస్తే..
2022-23 జూలై-సెప్టెంబర్ నెలల్లో వస్తు ఎగుమతుల విలువ 78.3 బిలియన్ డాలర్లు. తాజా సమీక్షా త్రైమాసికంలో ఈ విలువ 61.9 బిలియన్ డాలర్లకు తగ్గింది.
? సేవల ఎగుమతులు 4 శాతం ఎగశాయి. సాఫ్ట్‌వేర్ ఎగుమతులు పెరగడం, వ్యాపార, పర్యాటక సేవలు మెరుగుపడ్డాయి.

ఎగుమతుల ఒడిదుడుకులు...
అంతర్జాతీయ తీవ్ర అనిశ్చితి పరిస్థితులకు భారత్ వస్తు ఎగుమతులు అద్దం పడుతున్నాయి. అక్టోబర్‌లో 'ప్లస్'లోకి వచ్చిన ఎగుమతులు తిరిగి నవంబర్‌లో మైనస్‌లోకి జారిపోయాయి. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి, ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం సవాళ్లు, కఠిన ద్రవ్య పరిస్థితుల నేపథ్యంలో 2023 ఫిబ్రవరి నుంచి జూలై వరకూ భారత్ వస్తు ఎగుమతుల్లో అసలు వృద్ధిలేకపోగా క్షీణతలో నడిచాయి. అయితే ఆగస్టులో వృద్ధిలోకి (3.88 శాతం) మారినా, మళ్లీ సెప్టెంబర్‌లో 2.6 శాతం క్షీణించాయి.

అక్టోబర్‌లో సానుకూల ఫలితం వెలువడింది. మరుసటి నెల- నవంబర్‌లోనే మళ్లీ క్షీణరేటు నమోదయ్యింది. ఇక దిగుమతుల విషయానికి వస్తే.. 10 నెలల తర్వాత అక్టోబర్‌లో ఎగువబాటకు చేరిన దిగుమతులు నవంబర్‌లో మళ్లీ క్షీణతలోకి జారాయి. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి
నవంబర్ మధ్య భారత్ వస్తు ఎగుమతుల విలువ 6.51 శాతం క్షీణించి 278.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. దిగుమతుల విలువ కూడా 8.67 శాతం క్షీణించి 445.15 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. వెరసి ఎగుమతులు-దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం వాణిజ్యలోటు- ఈ ఏడు నెలల్లో 166.36 బిలియన్ డాలర్లుగా ఉంది.

# మాది మాటల ప్రభుత్వం కాదు..

## - చేతల ప్రభుత్వం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తి మండలంలోని జయరా శీ% తండా(ఎస్)లో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజా పాలన సభలలో 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు ప్రతి ఒక్క కుటుంబం విధిగా తమ ఇంట్లో సభ్యుల పేర్లు వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో నేటి నుండి జనవరి 6 తేదీ వరకు దరఖాస్తు చేసుకునే ప్రజలు వారం రోజులు టైంలో తమకు ఇచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి, కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ గుగులోతు పద్మరవి, ఎంపిటిసి భూక్యా గోవింద్ నాయక్, మండల స్పెషల్ అధికారి నరేష్ కుమార్ నాయుడు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఎంపిఓ రామ్మోహన్, ఏపీఎం కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్, ముద్రబోయిన వెంకన్న, ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి సంఘం బహుజన సంక్షేమ సమావేశం




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం బర్కం రాంమోహన్ అధ్యక్షతన ముఖ్య నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ జనాభాలో సగభాగం వున్న మహిళలకు విద్యా, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక రాజకీయ రంగాలలో భాగస్వామ్యం కల్పించాలని గురువారం వారు కోరారు. ఎలాంటి అభివృదికి నోచుకోలేదని అవకాశాలు లేని మహిళలు తమ హక్కుల సాధన కొరకు దేశవ్యాప్తంగా అనేక రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉన్నటు వంటి వివిధ రాజకీయ పార్టీలకు, ఆయా ప్రభుత్వలకు తమ సమస్యలపై వినతులు ఇస్తూ, మహిళలకు ప్రత్యేకంగా మహిళా బిల్లు, రిజర్వేషనలు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశ పెట్టారు. ఆ సమయంలో ప్రతిపక్షాల మహిళా బిల్లుకు ఆమోదం తెలుపకపోవటం వలన అయొక్క బిల్లు పాస్ కాలేక పోయిందన్నారు. అనంతరం ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల తరువాత మహిళా బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి 34 శాతం రిజర్వేషన్ కల్పించటం జరిగినదన్నారు. దీనికి అన్ని రంగాల రాజకీయ పార్టీలు ఆమోదం తెలుపటం జరిగిందన్నారు. అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో రాబోయే లోక్ సభ ఎన్నికలలో మహిళలకు టికెట్ కేటాయించాలి, వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మహిళా అభ్యర్థులకు టికెట్ ఇవ్వటం కొరకు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఉన్నత విద్యా వంతురాలు, మాజీ లేబర్ కమిషనర్ గా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో వుంటూ అనేక సేవకార్యక్రమాలు చేస్తూ గతంలో వరంగల్, ఖమ్మం,నల్గొండ, ఎమ్మల్సిగా పోటీచేసిన అనుభవం వున్నా కూరాకుల భారతి గారికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగారం రవి, ఎస్కే జహంగీర్, కొలిపాక సోమయ్య, కొలిపాక బాబు, చేల్లోజీ సతీష్, దొమ్మటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన అరూరి



మడికొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ పరిధిలోని పలు వివాహ వేడుకల్లో గురువారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఖాజీపేట మండలం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమారుడి వివాహం, ములుగు రోడ్డు వేంకటేశ్వర గార్డెన్స్ లో జరిగిన మాజీ కార్పొరేటర్ తాడిషెట్టి విద్య సాగర్ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన అరూరి



మడికొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ పరిధిలోని పలు వివాహ వేడుకల్లో గురువారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఖాజీపేట మండలం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమారుడి వివాహం, ములుగు రోడ్డు వేంకటేశ్వర గార్డెన్స్ లో జరిగిన మాజీ కార్పొరేటర్ తాడిషెట్టి విద్య సాగర్ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆశీర్వదించారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



వర్ధన్నపేట జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీటిసి మార్గం బిక్షపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారు నిర్వహిస్తున్న విధివిధానాలు వివరించారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల్లోని మిగులుబాటు సమస్యలు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు ప్రజలకు సరైన సేవలు అందించాలని ఎంపీపీ అప్పారావు సూచించారు.

## 2 బిలియన్ డాలర్లపై బ్లాక్ బాక్స్ గురి

న్యూఢిల్లీ: ఐటీ సేవల కంపెనీ బ్లాక్ బాక్స్ వచ్చే మూడేళ్లలో ఆదాయాన్ని మూడింతలు పెంచుకోవాలని నిర్దేశించుకుంది. 2 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.కీలకమైన టెక్నాలజీ మౌలిక సదుపాయాలకు డిమాండ్ పెరుగుతుండటం ఇందుకు దోహదపడగలదని సంస్థ ప్రెసిడెంట్ సంజీవ్ వర్మ తెలిపారు. డిజిటల్ ఇన్‌ఫ్రా, కనెక్టివిటీ, నెట్‌వర్కింగ్, సైబర్‌సెక్యూరిటీ మొదలైన వాటిపై ప్రధానంగా దృష్టి పెడుతున్నట్లు ఆయన వివరించారు. అమెజాన్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ టెక్ కంపెనీలు డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు బ్లాక్ బాక్స్ సేవలు అందిస్తోంది. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో రూ. 6,233 కోట్ల ఆదాయం నమోదు చేసింది.


# బాధ్యతాయుతంగా ఏఐ స్వీకరణ

## అమలు చేస్తున్న వ్యాపార సంస్థలు -నాస్కామ్ తాజా సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత విషయంలో భారతీయ వ్యాపార సంస్థలు బాధ్యతాయుత పద్ధతులు, విధానాలను అవలంభిస్తున్నట్టు నాస్కామ్ సర్వేలో తేలింది.

అటువంటి పద్ధతులు, విధానాల అమలుకు చర్యలను ప్రారంభించినట్టు 60 శాతం కంపెనీలు తెలిపాయి. వీటిలో 89 శాతం వ్యాపార సంస్థలు శ్రామికశక్తి సున్నితత్వం, శిక్షణలో పెట్టుబడులను కొనసాగించడానికి నిబద్ధతగా ఉన్నాయి.

భారత్‌లో ఏఐ వాణిజ్య అభివృద్ధి, వినియోగంలో నిమగ్నమైన పెద్ద సంస్థలు, ఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు చెందిన 500 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఈ సర్వేలో పాలుపంచుకున్నారు. 'బాధ్యతాయుత ఏఐ ఆవశ్యకతపై




ప్రాథమిక అవగాహన కలిగి ఉన్నట్లు 30 శాతం సంస్థలు వెల్లడించాయి. ఏఐ వినియోగదారులు, వాటాదారులలో బాధ్యతాయుత ఏఐ కోసం పెరుగుతున్న అవసరం పరిశ్రమ నాయకులకు అధునాతన సాధనాలు, వ్యూహాలలో పెట్టుబడులతోపాటు ఏఐ పద్ధతులలో పారదర్శకతను నొక్కి చెబుతోంది' అని నివేదిక వివరించింది.

